నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
24 సెప్టెంబర్
2025


# ప్రకృతి ఆరాధన.. బతుకమ్మ

**ఎంగిలిపూలతో ప్రారంభమై సద్దులతో ముగియనున్న వేడుకలు**

**బతుకమ్మ నైవేద్యాలూ ప్రత్యేకమే..**

**ఆనందోత్సాహాలతో ఆడి, పాడనున్న ఆడబిడ్డలు**

**కోదాడలో ఘనంగా ఏర్పాట్లు చేసిన అధికారులు**



**కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం) :** స్త్రీ శక్తిని గౌరవించే పండుగ..ప్రకృతిని ఆరాధించడమే.. బతుకమ్మ పండుగ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ ప్రతీక, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలో ఇమిడి ఉంటుంది. ఆశ్వయుజ మాస శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను జరుపుకోవటం ఆనవాయితీ. గౌరి పండుగ, సద్దుల పండుగ, పూల పండుగగా పిలుచుకుంటారు. మహాలయ అమావాస్య ఆదివారం నుంచి ప్రారంభమయ్యే పండుగ దుర్గాష్టమితో ముగుస్తుంది. తెలంగాణ గ్రామీణ సమాజంలో నవాబులు, భూస్వాముల పెత్తందారీలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. ఆ ఆకృత్యాలకు ఆత్మహత్య చేసుకున్న మహిళలను తలుచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. పాటల వెనుక ఉండే మర్మం ఇదే అని ప్రజల విశ్వాసం, కాగా, తెలం గాణ ఆవిర్భావం తరువాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ పండుగకు ప్రాధాన్యత పెరిగింది. గతంలో కొన్ని చోట్ల మాత్రమే బతుకమ్మ ఆడే వారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత వాడవాడనా ఉత్సవాలు జరుపుకుంటున్నారు.

తొమ్మిది రోజుల పండుగ

**బతుకమ్మ పండుగకు పుష్పాలే కళ.**

వానాకాలం చివరిలో శీతాకాలం ఆరంభంలో ఈ పండుగ వస్తుంది. ఈ సమయంలో నీటితో నిండిన జలాశయాల్లో తామర, కలువ వంటి పూలు లభిస్తాయి. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, నంది వర్దనం పూలు పూస్తాయి. సీతా ఫలాలు లభిస్తాయి. జొన్న పంట కోత సమయం. ఆడబిడ్డలు అత్తవారి ఇంటి నుంచి కన్న వారింటికి వచ్చి ఈ బతుకమ్మ పండుగను జరుపుకోవటం ప్రత్యేకత. తొమ్మిది రోజుల పాటు నిత్యం ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు నైవేద్యం తయారీలో యువతీ, యువకులు పాల్గొంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ రోజున మహిళలు మాత్రమే నైవే ద్యాన్ని తయారు చేస్తారు. ఎంగిలి పూల బతుక మ్మతో ప్రారంభమై.. సద్దుల బతుకమ్మతో

ఈ పండుగ ఎంతో ప్రత్యేక బతుకమ్మ పండుగ అంటే ఎం తో ఇష్టం. ఇది ఆడబిడ్డల పండుగ. తెలంగాణ సంస్కృతికి ఈ పండుగ ప్రత్యేకం. పూర్వీ కుల నుంచి వస్తున్న పండుగ. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుతాం. నైవేద్యాలు తయారు చేసి గౌరమ్మకు సమర్పిస్తాం. ఆడబిడ్డల మంతా కలుసుకుంటాం. ప్రతి ఇంటా మహిళలు, ఆడబిడ్డల సందడి ఉంటుంది.

**బతుకమ్మతో విడదీయలేని బంధం కోదాడది..!**

తెలంగాణలో పూల పండుగ బతుకమ్మ సంబురాలు, నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై.. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో ఈ సంబురాలు ముగుస్తాయి. అయితే... బతుకమ్మ పండుగకు కోదాడకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి ప్రజలు బతుకమ్మ ఆటపాటలు ఆడే తమ నిరసన గలాన్ని ఆంధ్ర పాలకులకు వినిపించారు. తెలంగాణ ముఖ ద్వారం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వద్ద బతుకమ్మను ఆడి తమ ఉద్యమ స్ఫూర్తిని చాటిన నేపథ్యం ఈ ప్రజలది... అందుకే తెలంగాణ ఉద్యమంలో కోదాడ మాటలేనిది ఉండదనేది నగ్న సత్యం... అంతటి ఉద్యమ స్ఫూర్తి కలిగిన ఈ కోదాడలో మరోసారి బతుకమ్మ ఉత్సవాలను జరుపుకునేందుకు నియోజకవర్గ ప్రజలకు సిద్ధమయ్యారు...

**ప్రశాంతంగా ఆడేందుకు ఘనంగా ఏర్పాట్లు..**

కోదాడ పురపాలిక అధికారులు ఈ వేడుకల నిర్వహణకు రూ.6 లక్షలు కేటాయించారు.

**ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ**

**మున్సిపల్ కమిషనర్ రమాదేవి...**



ఈ ఏడాది ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ వేడుకలు నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. బతుకమ్మలను ఒకే చోట చేర్చి పాటలు పాడుకునేలా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో, పెద్ద చెరువు వద్ద నిమజ్జనం చేసేం దుకు ఏర్పాట్లు చేశా



నిత్యం పురపాలక అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.. . ప్రకృతిలోని పూలతో బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో మహిళలు ఘనంగా వేడుక నిర్వహిస్తుంటారు. వీటి నిర్వహణకు పురపాలిక అధికారులు ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ ఆడే స్థలాన్ని చదును చేసి స్టేజీ తయారు చేశారు. గ్రౌండ్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీ లైట్స్, చూడటానికి వచ్చిన వారికి సరిపడా కుర్చీలు, మంచి నీళ్లు, సౌండ్ సిస్టం అమ ర్చారు. బతుకమ్మలను నిమజ్జనం వరకు తీసుకెళ్లేందుకు వాహనాలు సైతం ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా పుర సిబ్బంది నిత్యం పర్య వేక్షిస్తుంటారు. ఈ వేడుకలను చూసేందుకు జనం భారీగా బారులు తీరుతారు. మహిళల నృత్యాలతో ఆ ప్రాంతమంతా కనులపండువగాకనిపిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించేందుకు... మహిళా యాంకర్కు బాధ్యతలు అప్పజెప్పారు.

# గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు

**గత 13 ఏళ్లుగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23 (నినాదం) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని వివేకనంద యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి, అమ్మవారిని అలంకరించి పురోహితులు శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మంగళవారం 2 వ రోజు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాలుగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, దాతల సహాయ సహకారాలతో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బసవరాజుల రమేష్ అనూష, ఉడుత విటోభ, శ్రీనాథ్, పోతుగంటి రాకేష్, సకినాల రమేష్, బైరి రాంబాబు, దూలం జగన్, కీర్తి లవన్, గుడికందుల శ్రీకాంత్, పిల్లల శ్రీధర్, యుగేందర్, బైరి సదానందం లోకేష్, గణేష్, చరణ్, లల్లు, సుకృత్, విశ్రుత్, అనిరుద్, శ్రీలత, మాధవి, సునీత, రాధిక, సుకన్య, సింధూజ, నిఖిత, యశస్విని, సహస్ర, రిషిత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి


**కార్పొరేటర్ శ్రావణ్**



**అల్వాల్, సెప్టెంబర్ 23 (నినాదం) :** జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ సి కన్నన్ ను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సఫిల్ గూడ చెరువు యొక్క మురికినీటి డైవర్షన్ కోసము సర్దార్ పటేల్ నగర్ లో గ్యాస్ క్రిమేషన్ ను ఎలక్ట్రిక్ గా మార్చాలని, సర్దార్ పటేల్ నగర్ స్మశాన వాటికను సమగ్ర అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. వరద నీటి నివారణకు వేసిన పలు గ్రేటింగ్స్ గ్రిల్ లాంటి వర్క్ సక్సెస్ అవడంతో మరికొన్ని మంజూరు చేయాలని పూర్తిస్థాయిలో నీటి వరదనీటి నివారణకు ఉపయోగపడే విధముగ చూడాలని కోరారు. డివిజన్లోని రోడ్ల మరమ్మతకు నిధులను మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్ధిపేట నినాదం:** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లోని కాంగ్రెసు పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట నియోజకవర్గం లోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా రూపాయలు 33 లక్షల విలువ గల చెక్కులను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచారు అని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి కలిముద్దీన్ ఆలకుంట మహేందర్ తప్పెట శంకర్ రాములు వహీద్ ఖాన్. వహాబ్ హర్షద్ బాబు రజిని సన అజ్మత్ సాయి ప్రతాప్ రాకేష్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బొల్లారం వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్యాన మందిరంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**జిన్నారం/బొల్లారం, సెప్టెంబర్ 23 (నినాదం):** బొల్లారం శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్యాన మందిర గుడి వద్ద విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 17న హోమం నిర్వహించగా, ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఉత్సవాల చివరి రోజు 23న మధ్యాహ్నం పూజ కార్యక్రమం, అనంతరం విశ్వకర్మ లడ్డు వేలంపాట జరిగింది.వేలంపాటలో జయసింహ చారి 41,000 రూపాయలకు లడ్డు పాట పాడి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ తరపున ఆయన కుటుంబానికి విశ్వకర్మ ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు విట్టల్ చారి, వి.అశోక్ చారి, వెంకటేశం చారి, సిరియల్ చారి, విష్ణు చారి, సంతోషి చారి, శ్రీకాంత్ చారి, నరసింహ చారి, భాస్కరాచారి, రమేష్ చారి, ఎం.శ్రీనివాస్ చారి, ఎం.అశోక్ చారి, ఎం.మధు, సిహెచ్.రాము, కర్వి వెంకటేశం, వి.శ్రీనివాస్ తదితర సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో కార్పొరేటర్ కార్పొరేటర్ పాదయాత్ర

**అల్వాల్, సెప్టెంబర్ 23 ( నినాదం) :** అల్వాల్ డివిజన్ లోని మాధవి నగర్ పలు కాలనీలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీ వాసులతోసమ స్యలపై అడిగి తెలుసుకున్నారు మాధవి నగర్ లో వర్షపు నీరు అవుట్లెట్ లేక కాలనీలో అవస్థలకు గురవుతున్నారని కాలనీ వాసులు కార్పొరేటర్ కు విన్నవించుకున్నారు. మాధవి నగర్ కాలనీలోప్రక్కనే ఉన్న ఓపెన్ ల్యాండ్ యజమానులతో కలిసి కాలనీ వాసులకు దారి చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ ప్రశాంతి, జలమండలి అధికారి కృష్ణమాచార్యులు, శేఖర్, కాలనీవాసులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ విధానం : ప్రణవ్

**వివిధ గ్రామాల నుండి 300 మంది కాంగ్రెస్ లో చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గం ఇంచార్జ్**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేస్తాం**





**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం) :** కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని,అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ విధానమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు కమలాపూర్ మండల కేంద్రంలో ప్రణవ్ సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు కుల సంఘాల,పార్టీలకు చెందిన నాయకులు యూత్ సభ్యులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ విద్య,వైద్య,నైపుణ్యంపై తాము దృష్టిపెట్టామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ కు ఏటీసీ కాలేజీని మంజూరు చేపించామని,రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కూడా మంజూరు చేపిస్తామని,ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లామని,రాజకీయంగా ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ విషయంలో ఎందుకు దృష్టి పెట్టలేదని,కమలాపూర్ బస్ స్టాండ్ కు సంబంధించి ఇదివరకే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హాస్పిటల్ కు సంబంధించి దామోదర రాజనర్సింహకు నివేదికలు అందజేశామని త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని అన్నారు.గతంలో ఎవరు చేయని విధంగా హుజూరాబాద్ లో మూడు మార్కెట్ చైర్మెన్ లు,గుళ్ళకు చైర్మెన్ లను నియమించామని,ఎంపీ,ఎమ్మెల్యే ఉన్నా నియోజకవర్గానికి వారు చేసింది ఏం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే వారి పనిఅని,తాము గతంలో చెప్పినట్టు ఓడిన ప్రజల మధ్యనే ఉన్నానని,ఉంటానని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నామని దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్**

**ప్రహరీ గోడ కోసం నిధులు మంజూరు**

**ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ సోదరులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం) :** కాంగ్రెస్ పరిపాలనలో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చూపెడు తుందని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మైనార్టీ నాయకులు తెలిపారు.మంగళవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి,కందుగుల గ్రామాల్లో కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్ ప్రహరీ గోడ కోసం ఎస్డిఎఫ్ నిధుల నుండి పదిహేను లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని,అనేక సంవత్సరాలుగా ఈ విషయమై అన్ని పార్టీల నాయకులను అడిగగా చేస్తాం చూస్తాం అని మాట చెప్పడమే తప్ప చేసింది లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణవ్ నాయకత్వంలో ఈ విషయం దృష్టికి తీసుకురాగా హామీ ఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేపించారని,దీని పట్ల ప్రణవ్ కు,మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి,ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా మైనార్టీ సోదరులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలు నివసిస్తున్న ఇండ్లను కూల్చిన చోటే ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ లోని గాలి పోచమ్మ బస్తీ, మంజూరు నగర్ బస్తి, బాలయ్య నగర్ తదితర బస్తీలలో 40 సంవత్సరాలుగా క్వారీగుంతల్లో పనిచేస్తూ రాళ్లు కొట్టుకొని జీవిస్తూ చిన్నచిన్న ఇల్లు కట్టుకొని నివసిస్తున్న వారిపై హైడ్రా, ప్రభుత్వ యంత్రాంగం బుల్డోజర్లతో వీరుచుకుపడి ఇండ్లను నేలమట్టం చేయడం అమానుష చర్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దల అమావాస్య ఎంగిలి బతుకమ్మ పండగ రోజైనా నిరుపేదలు ఉన్నంతలో పండుగ చేసుకోకుండా ఉదయం 4 గంటల నుండి పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని నిలదీశారు. మంగళవారం సాయంత్రం స్థానిక సిపిఎం నాయకులతో కలిసి ఆయన కూల్చివేసిన బస్తీలలో పర్యటించి అక్కడి ప్రజలను కలిసి ఇండ్లు కోల్పోయిన వారి బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ డిజి నరసింహారావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి సత్యం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుగాని లక్ష్మణ్, జిల్లా కమిటీ నాయకులు బి వెంకట రామయ్య, ఎం శంకర్, రాథోడ్, సంతోష్ పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడం దుర్మార్గం అన్నారు. ప్రభు త్వ భూముల్లో ప్రజలు 40 సంవత్సరాల నుండి ఆ ప్రాంతాల్లో నివసిస్తు వాళ్ళు కష్టపడి చిన్న చిన్న ఇండ్లు కట్టుకుంటే ప్రజా ప్రభు త్వం కాంగ్రెస్ ఓర్వలేక పోతుంది. బడా బడా పెట్టుబడిదారులను కాపాడుతూ పేదలపై మాత్రమే హైడ్రా పేరుతో దాడులు చేయిస్తూ వారి నివాసాలను నేలమట్టం చేయడం ప్రభుత్వాచిత చర్యలకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఈ బస్తీలకు వచ్చి మీరంతా పేద ప్రజలు మీకందరికీ సొంత ఇండ్లు కట్టుకునే విధంగా నేను ఏర్పాటు చేస్తానని చెప్పి, ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పేద ప్రజల ఇండ్లు కూల్చి వేయించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరినీ ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునేది కాదు ప్రజలను ఆదుకొని ప్రజలకు సొంత ఇండ్లు కట్టించాలని రేవంత్ రెడ్డి సర్కార్ కు సూచించారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కడుపు కొట్టి పెట్టుబడిదారులకు పెట్టినట్టు ఈ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభు త్వానికి పడుతుందని హెచ్చరించారు. హైడ్రా చెరువుల భూములు ఆక్రమించిన వాళ్ల ఇండ్లు కులగొట్టాలి కానీ ఎలాంటి చెరువులు లేని క్వారీ గుంతలలో కష్టపడి కట్టుకున్న ఇండ్లలను కూల్చడం సిగ్గుచేటు అన్నారు. కూలగొట్టిన పేద ప్రజల ఇండ్లను అదే చోట పేద ప్రజలకు ఇల్లు కట్టించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అందరికీ ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. ఇల్లు, భూమిలేని ప్రజలకు ప్రభుత్వమే ప్రభుత్వ స్థలంలో ఇండ్లు కట్టించాలని కోరారు. పేద ప్రజల ఇండ్లు కులగొట్టి తీరిగి కట్టించకపోతే రాబోయే రోజుల్లో సిపిఎం ఎర్రజెండా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల వెంకటేశ్వరరావు, బాల పీర్, శ్రీను, దేవదానం, ఎండి ముక్తార్, వజీర్, ఎండి మోసిన్, శ్రీనివాస్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ పండుగ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో వేడుకలు**

**ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు సిబ్బంది**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్23 :** బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక.. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా యంత్రాంగం తరపున మంగళవారం జిల్లా పంచాయతీరాజ్, ఉద్యానవన, తూనికలు కొలతలు, కార్మిక శాఖలతోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హౌజ్ కీపింగ్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబ డ్డాయి. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాధిక, కలెక్టరేట్ మహిళ సిబ్బంది



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 24
సెప్టెంబర్ 2025

## వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

**-కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలి.**
**-కోదాడ ఎఎల్ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికుల ధర్నా**



**కోదాడ, సెప్టెంబర్ 22 (నినాదం):**
భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అందించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ ఏ ఎల్ ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అక్రమంగా ప్రైవేట్ బీమా కంపెనీలకు ఇచ్చిన 346.36 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలన్నారు. సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద బీమా మరణానికి 10 లక్షలు, సాధారణ మరణానికి 2 లక్షల అందజేయాలన్నారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి,పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేయాలన్నారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించి,కార్మికులకు సొమ్ము కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు యారవ శ్రీనివాస్,లకావత్ బాలాజీ నాయక్, సహాయ కార్యదర్శి నాగలక్ష్మి, కమిటీ సభ్యులు గుంజ రవీందర్, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని బిఆర్ఎస్ ధర్నా



**చింతపల్లి, సెప్టెంబర్ 23( నినాదం)** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నిరుపేదలకు దక్కవలసిన ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదని, కేవలం వ్యవసాయ భూములు మిద్దెలు మేడలు ఉన్నవారికి. కేటాయిస్తున్నారని ఆరోపించారు.రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని, నిజమైన నిరుపేదలకు అందాల్సిన ఇందిరమ్మ గృహాలు అందడం లేదని ఆయన వాపోయారు. ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు కేటాయిస్తున్నందుకు గాను, బీసీ కాలనీలో ప్రజల అవసరాల కోసం గుడి, బడి, కమ్యూనిటీ హాల్ ల కోసం కేటాయించిన భూముల్ని కొంతమంది నాయకుల అండదండలతోటి ఆక్రమించుకొని ఇండ్ల నిర్మాణం చేస్తున్నందుకుగాను, ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ రమాకాంత్ శర్మకు అందజేశారు. ఈ ధర్నాలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, వందనపు ఆంజనేయులు, నల్ల శంకర్, మండల మైనార్టీ నాయకుడు ఎండి. ఖాలేద్, అయితవోని ధనరాజ్, ఉప్పల యాదయ్య, కదారి సైదులు యాదవ్,బాలమ్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్ని నిర్వాసితులను చేస్తే సహించబోము

చింతపల్లి, సెప్టెంబర్ 23( నినాదం)త్రిబుల్ ఆర్ పేరుతో పేద రైతుల భూములను బలవంతంగా స్వాధీనపరచుకున్న యెడల సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మండలంలోని కుర్మపల్లి, కిష్టరాంపల్లి గ్రామాల్లో త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులను మంగళవారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలవంతపు భూసేకరణ చేసి పేద రైతులను భూముల నుండి దూరం చేయొద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రధానంగా రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు సందర్భంగా ఇప్పటికి మూడుసార్లు అలైన్మెంట్ మార్చారని, దాంతో అనేకమంది రైతులు భూములు పోతాయని ఆందోళన చెందుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోవాలని, లేనియెడలప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, నాయకులు పోలే యాదయ్య , బ్రహ్మం, కదారి కృష్ణయ్య, వెంకటేశం, శ్రీనివాసు , రవి, అంజయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానం




**చింతపల్లి, సెప్టెంబర్ 23( నినాదం)** దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో ఆగస్టు మాసానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం డిపోలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ జాని రెడ్డి హాజరై మాట్లాడారు. ఆదర్శ ఉద్యోగులుగా నిలిచిన వారికి అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు.కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్, లతో పాటు అవార్డు గ్రహీతలైన టీఎస్ రెడ్డి,వి. శ్రీనివాసులు,వనం శ్రీనివాసులు,ఆర్. లచ్చిరాం,సోమ నరసయ్య, అశోక్ కుమార్, ఆర్. ఎస్ రెడ్డి,వెంకటయ్య, జహంగీర్, ఎల్లయ్య,కృష్ణారెడ్డి, రమేష్, నగేష్,వేణు, నిరంజన్ , శ్రీనివాసులు , మారయ్య, వెంకటయ్య, మంగులాల్, యాదయ్య,భవానీ ప్రసాద్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేతకు ఘన నివాళులు









**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 23 (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం గ్రామంలో ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి,ఎంపీ ఈటల రాజేందర్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్,మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్యే ధర్మన్న, ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,వరద రాజేశ్వర్ రావు,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు,మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్,కుడితి మహేందర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,తెరాస రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి,నాగుర్ల వెంకటేశ్వర్లు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష,ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను,అల్లూరి కిషోర్ వర్మ,నెహ్రూ నాయక్,అఫ్జల్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రామగాని లింగమూర్తి,మండల పార్టీ నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని అభిమాన నాయకుడికి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా,రాష్ట్రాల నుండి దారులన్నీ స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి వ్యవసాయ క్షేత్రానికే దారితీసాయి.నూకల నరేష్ రెడ్డి పై అభిమానంతో గ్రామ,గ్రామాల నుండి తండోప తండాలుగా ప్రజలు వ్యవసాయ క్షేత్రానికి చేరుకుని అభిమాన నాయకుడి విగ్రహావిష్కరణ,ప్రథమ వర్ధంతిలో పాల్గొని నివాళులు అర్పించారు.స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణలో తనయుడు నూకల అభినవ్ రెడ్డి దగ్గరుండి వచ్చిన అతిథులకు స్వాగతం పలికారు..

## తెలంగాణ ఇంటి పార్టీకి సోకాస్ నోటీస్

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం )** వార్షిక ఆడిట్ అకౌంట్స్, ఎన్నికల ఖర్చులు సమర్పించని "తెలంగాణ ఇంటి పార్టీ"కి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం షో కాజ్ నోటీసులు జారీ- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 324, ప్రజాప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం వార్షిక ఆడిట్ అకౌంట్స్ మరియు ఎన్నికల ఖర్చుల లెక్కలను సకాలంలో సమర్పించనందుకుగాను "తెలంగాణ ఇంటి పార్టీ"ని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో తెలియజేయాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 324 మరియు ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29- ఏ ప్రకారం ఎప్పటికప్పుడు పార్టీకి సంబంధించిన వార్షిక ఆడిట్ అకౌంట్స్ తోపాటు, ఆయా ఎన్నికల సందర్భంగా ఖర్చుచేసిన ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల కమిషన్ కు ఎప్పటికప్పుడు సమర్పించాల్సి ఉంటుందని, అయితే "తెలంగాణ ఇంటి పార్టీ" 2021- 22, 2022-23, 2023 -24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వార్షిక ఆడిట్ అకౌంట్స్ ను నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు,లోక్ సభ ఎన్నికల వ్యయానికి సంబంధించిన రిపోర్టులను కూడా నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ అలాగే ప్రజా ప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం "తెలంగాణ ఇంటి పార్టీ"ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో పూర్తి ఆధారాలతో రాతపూర్వకంగా అఫిడవిట్ తో సహా, పార్టీ అధ్యక్షులు ,లేదా జనరల్ సెక్రెటరీ ఎవరో ఒకరు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈనెల 29 లోగా సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇదే అంశంపై అక్టోబర్ 8 న తెలంగాణ ఇంటి పార్టీ తన వాదనలు వినిపించేందుకు గాను ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని, అట్టి హియరింగ్ కు పార్టీ అధ్యక్షుడు, లేదా జనరల్ సెక్రటరీ, లేదా పార్టీకి సంబంధించిన పెద్ద తప్పనిసరిగా హాజరుకావాలని ,ఒకవేళ షో కాజ్ నోటీస్ కు ఎలాంటి ప్రత్యుత్తరం ఇవ్వకపోయినా, హియరింగ్ కు ఎవరు హాజరు కాకపోయినా పార్టీ నుండి చెప్పుకోవాల్సిన చెప్పుకోవాల్సింది ఏమీ లేదని కమిషన్ భావించవలసి వస్తుందని ఆ షో కాజ్ నోటీసులో ఇచ్చినట్లు తెలిపారు.

## మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఈ ఎల్ వి భాస్కర్

మునుగోడు సెప్టెంబర్ 23 (నినాదం)మునుగోడు మండల పరిధిలోని, ఉకొండి గ్రామానికి చెందిన, మేడి యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది అట్టి విషయం తెలుసుకొన్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్. ఇరుగుదిండ్ల ఆశోక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా, వారి కుటుంబ సభ్యులకు 10000/-వేల రూపాయలు ఒక క్వింటాల్ బియ్యం అందివ్వడం జరిగింది. అలాగే, మునుగోడులో గతవారం మరణించిన, మృతురాలు మెట్టు మారమ్మ కుటుంబన్నీ కూడా పరామర్శించి 50 కిలోల బియ్యం అందివ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ కుటుంబాలకు ఏ ఆపతి వచ్చిన ఎల్లవేళలా అండగా మా ఫౌండేషన్ ఉంటుందని, ఆయన తెలిపారు. మన మునుగోడు నియోజకవర్గం లో ఎక్కడ పేదవానికి ఇబ్బంది జరిగిన అక్కడ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఉంటుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, పుల్కరం సైదులు, దుబ్బ అనిల్, ఏర్పుల స్వామి, బాలకృష్ణ,నాతి లింగస్వామి, అభి తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరెలను తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలి


**హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 ( నినాదం ):**
రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను, తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి మహిళలందరిని గౌరవించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేవలం సమభావన సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోందని,ఇది ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి, కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒక రకంగా వారిని అవమానించటమేనని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి, రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరెలను పంపిణీ చేయాలని ఆయన కోరారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువ జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని ఆయన అన్నారు.

## జిఎస్టీ 2.0 బీజేపీ కొత్త మోసం

**మునుగోడు సెప్టెంబర్ 23** (నినాదం)కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన సింపుల్ జిఎస్టి ని వదిలేసి, బిజెపి దేశం పై లీ"గబ్బర్ సింగ్ ట్యాక్స్ " లను మోపిందని, జి ఎస్టీ 2.0తో బీజేపీ మోసం చేస్తుందని, మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల కేంద్రంలోని, విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అందులో విశేషాలు ఏంటంటే 9 స్లాబులతో ప్రజల జేబులు ఖాళీ చేసిందని, ఎనిమిదేళ్లలో 55కోట్లు వసూలు చేసిందని, అన్నారు. ఇప్పుడు కేవలం 2.5 లక్షల కోట్లు ఇచ్చి'పొదుపు పండుగ' అని నాటకం ఆడుతుందని, తెలియజేశారు.

# ప్రకృతి ఆరాధన.. బతుకమ్మ...

**-ఎంగిలిపూలతో ప్రారంభమై**
**-సద్దులతో ముగియనున్న వేడుకలు**
**-బతుకమ్మ నైవేద్యాలూ ప్రత్యేకమే..**
**-ఆనందోత్సాహాలతో ఆడి, పాడనున్న ఆడబిడ్డలు**

కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం)
**: స్త్రీ శక్తిని గౌరవించే పండుగ..**
ప్రకృతిని ఆరాధించడమే.. బతుకమ్మ పండుగ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ ప్రతీక, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలో ఇమిడి ఉంటుంది. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను జరుపుకోవటం ఆనవాయితీ. గౌరి పండుగ, సద్దుల పండుగ, పూల పండుగగా పిలుచుకుంటారు. మహాలయ అమావాస్య ఆదివారం నుంచి ప్రారంభమయ్యే పండుగ దుర్గాష్టమితో ముగుస్తుంది. తెలంగాణ గ్రామీణ సమాజంలో నవాబులు, భూస్వాముల పెత్తందారీలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. ఆ ఆకృత్యాలకు ఆత్మహత్య చేసుకున్న మహిళలను తలుచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. పాటల వెనుక ఉండే మర్మం ఇదే అని ప్రజల విశ్వాసం, కాగా, తెలం గాణ ఆవిర్భావం తరువాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ పండుగకు ప్రాధాన్యత పెరిగింది. గతంలో కొన్ని చోట్ల మాత్రమే బతుకమ్మ ఆడే వారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత వాడవాడనా ఉత్సవాలు జరుపుకుంటున్నారు.

**తొమ్మిది రోజుల పండుగ**

బతుకమ్మ పండుగకు పుష్పాలే కళ. వానాకాలం చివరిలో శీతాకాలం ఆరంభంలో ఈ పండుగ వస్తుంది. ఈ సమయంలో నీటితో నిండిన జలాశయాల్లో తామర, కలువ వంటి పూలు లభిస్తాయి. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, నంది వర్ధనం పూలు పూస్తాయి. సీతా ఫలాలు లభిస్తాయి. జొన్న పంట కోత సమయం. ఆడబిడ్డలు అత్తవారి ఇంటి నుంచి కన్న వారింటికి వచ్చి ఈ బతుకమ్మ పండుగను జరుపుకోవటం ప్రత్యేకత. తొమ్మిది రోజుల పాటు నిత్యం ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు నైవేద్యం తయారీలో యువతీ, యువకులు పాల్గొంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ రోజున మహిళలు మాత్రమే నైవే ద్యాన్ని తయారు చేస్తారు. ఎంగిలి పూల బతుక మ్మతో ప్రారంభమై.. సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ఎంతో ప్రత్యేక బతుకమ్మ పండుగ అంటే ఎం తో ఇష్టం. ఇది ఆడబిడ్డల పండుగ. తెలంగాణ సంస్కృతికి ఈ పండుగ ప్రత్యేకం. పూర్వీ కుల నుంచి వస్తున్న పండుగ. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుతాం. నైవేద్యాలు తయారు చేసి గౌరమ్మకు సమర్పిస్తాం. ఆడబిడ్డల మంతా కలుసుకుంటాం. ప్రతి ఇంటా మహిళలు, ఆడబిడ్డల సందడి ఉంటుంది.

**బతుకమ్మతో విడదీయలేని బంధం కోదాడది..!**

తెలంగాణలో పూల పండుగ బతుకమ్మ సంబురాలు, నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై.. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో ఈ సంబురాలు ముగుస్తాయి. అయితే... బతుకమ్మ పండుగకు కోదాడకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి ప్రజలు బతుకమ్మ ఆటపాటలు ఆడే తమ నిరసన గలాన్ని ఆంధ్ర పాలకులకు వినిపించారు. తెలంగాణ ముఖ ద్వారం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వద్ద బతుకమ్మను ఆడి తమ ఉద్యమ స్ఫూర్తిని చాటిన నేపథ్యం ఈ ప్రజలది... అందుకే తెలంగాణ ఉద్యమంలో కోదాడ మాటలేనిది ఉండదనేది నగ్న సత్యం... అంతటి ఉద్యమ స్ఫూర్తి కలిగిన ఈ కోదాడలో మరోసారి బతుకమ్మ ఉత్సవాలను జరుపుకునేందుకు నియోజకవర్గ ప్రజలకు సిద్ధమయ్యారు...

**ప్రశాంతంగా ఆడేందుకు ఘనంగా ఏర్పాట్లు..**

. కోదాడ పురపాలిక అధికారులు ఈ వేడుకల నిర్వహణకు రూ.6 లక్షలు కేటాయించారు.నిత్యం పురపాలక అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.. . ప్రకృతిలోని పూలతో బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో మహిళలు ఘనంగా వేడుక నిర్వహిస్తుంటారు. వీటి నిర్వహణకు పురపాలిక అధికారులు ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ ఆడే స్థలాన్ని చదును చేసి స్టేజీ తయారు చేశారు. గ్రౌండ్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీ లైట్స్, చూడటానికి వచ్చిన వారికి సరిపడా కుర్చీలు, మంచి నీళ్లు, సౌండ్ సిస్టం అమ ర్చారు. బతుకమ్మలను నిమజ్జనం వరకు తీసుకెళ్లేందుకు వాహనాలు సైతం ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా పుర సిబ్బంది నిత్యం పర్య వేక్షిస్తుంటారు.ఈ వేడుకలనుచూసేందుకు జనం భారీగాబారులు తీరుతారు. మహిళల నృత్యాలతో ఆ ప్రాంతమంతా కనులపండువగాకనిపిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించేందుకు... మహిళా యాంకర్కు బాధ్యతలు అప్పజెప్పారు.

**ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ మున్సిపల్ కమిషనర్ రమాదేవి...**

# అంగన్‌వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడిగుడ్లు

## ఇదేంటని ప్రశ్నిస్తున్న పిల్లల తల్లిదండ్రులు

## పట్టించుకోని అధికారులు

**పాలేరు, సెప్టెంబర్ 23 (నినాదం) :** నేలకొండపల్లి:చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య అందించే అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడిగుడ్లు దర్శనమిస్తున్నాయి.శిశు, ప్రసూతి మరణాలు తగ్గించడంలో బలవర్ధకమైన పోషకాహారం అందజేయడం అత్యంత ముఖ్యమైనది.అందులో భాగంగానే ప్రభుత్వం బాలింతలు,గర్భిణులు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తూ వస్తోంది.అయితే ఏ లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీలను ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహర పదార్థాల్లో నాణ్యత లోపం ఉన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 35,800 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటి ద్వారా నిత్యం చిన్నారులు,బాలింతలు గర్భిణులకు పాలు,గుడ్లు అన్నం,పప్పులు వంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు.ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో ఒక అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను చిన్నారులకు అందజేయగా అవి కుళ్లిపోయి ఉండడంతో వారు షాక్ అయ్యారు. ఇలాంటివి పిల్లలు గర్భిణులు తింటే వారి ఆరోగ్యం ఏమవుతుందోనని వారు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సీడీపీఓలను వివరణ కోరగా విచారణ చేపడతామనిపి తెలిపారు.గతంలో కూడా ఇదే మండలంలో ఓ కిరణం షాపులో అంగన్వాడి కేంద్రం నుంచి అందించే గుడ్లు దర్శనీమవ్వడం అటు వెనువెంటనే సమసిపోవడం జరిగింది.ఇక రాష్ట్రవ్యాప్తంగా 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లో ఏటా దాదాపుగా 36 కోట్లకుపైగా





కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి.

**గుడ్ల నాణ్యతపై తల్లిదండ్రులు ఫిర్యాదులు.**

గత కొన్ని నెలలుగా అంగన్వాడీ కేంద్రాల నుంచి తల్లులకు,గర్భిణీ,పిల్లలకు ఇస్తున్న కోడిగుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తోందనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల కోడిగుడ్లు పంపిణీ చేసిన వెంటనే పిల్లలు వాటిని తినడానికి నిరాకరించడం,లేదా తిన్నవారికి వాంతులు విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది.కాంట్రాక్టర్లు సరఫరా చేయబడిన కోడిగుడ్లలో సుమారు 15 నుంచి 20 శాతం కోడిగుడ్లు పాడైపోయి లేదా కుళ్లిపోయి ఉన్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు.వాస్తవానికి ఒక్కోటి 45గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాలి.ఒక ట్రేలో 30కోడిగుడ్లు ఉంటే 1350 గ్రాముల నుండి కిలోన్నర బరువు ఉండాలి,కానీ సగటున ఒక్కో గుడ్డు 40 గ్రాములు ఉండగా ట్రే బరువు 1200 గ్రాములు దాటడం లేదని తెలుస్తోంది.

**అధికారుల అలసత్వం**

అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులైన డీడబ్లూఓలు,సీడీపీవోల పర్యవేక్షణ లోపం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాంట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పందాలను సరిగా అమలు చేయకపోవడం, నాణ్యత తనిఖీలను పటిష్టం చేయకపోవడం వంటివి ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం గుడ్లు సరఫరా చేయడం అటు ఇదే అదనుగా అంగన్వాడిలు వాటిని అమ్ముకోవడం జరుగుతుంది.తద్వారా అంగన్వాడీలు,అధికారులు, ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.దీనికి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులే సూత్రధారులని తెలుస్తోంది. ఇకనైనా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 (నినాదం) :** రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు సబ్సిడీ మీద అంతంత మాత్రంగా విత్తనాలు అందించారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా విత్తనాలు అందజేయడం హర్షనీయమన్నారు. రైతుని రాజు చేయాలని లక్ష్యంతో రైతులకు పెద్దపీట వేసిందన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని కోరారు. విత్తనాలతో పాటు ఎరువులు కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కొండల్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళవారం రెండవ రోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తుల చే పల్లకి సేవ,దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం, పెద్ద మంగళహారతి, ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్



పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎస్వీ ఆర్ స్కూల్ విద్యార్థులచే అష్టలక్ష్మి, లలిత సహస్రనామ పారాయణం అందరినీ ఆకట్టుకుంది . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు పట్టివేత



**దమ్మపేట, సెప్టెంబర్ 23(నినాదం):** ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రా నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్న సంఘటన దమ్మపేట మండలం నాగుపల్లి లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సాయికిశోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం నాగుపల్లి గ్రామంలో స్థానిక పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆంధ్ర రాష్ట్రం లోని కొవ్వూరు సాండ్ ర్యాంపు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రానికి ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హుజురాబాద్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు..

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- డీసీహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్





**జమ్మికుంట,సెప్టెంబర్ 23 ( నినాదం):** హుజురాబాద్ ప్రాంతంలోని పేద ప్రజలకు హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ కమ్యూనికేబుల్ హెల్త్ సర్వీస్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ తెలిపారు. మంగళవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందే వైద్య చికిత్సలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.నారాయణరెడ్డితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 23,761 రక్త పరీక్షలు నిర్వహించినట్లు, ఆగస్టు నెలలో 109 లాప్ పరీక్షలు, 13,510 మంది అవుట్ పేషెంట్లకు చికిత్సలు జరిపామని, 1,083 మందిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకున్నట్లు ఆయన తెలిపారు.ఆస్పత్రిలో 106 మందికి మేజర్ శస్త్ర చికిత్సలు, 334 మందికి మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 13 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, 103 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఇంతే కాకుండా 423 మంది గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ లు, 964 మందికి ఎక్సరేలు తీసినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల సహకారంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలుసుకోవడానికి వచ్చే బంధువులు వైద్యులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సందర్శన వేళలను ఏర్పాటు చేసినట్లు ఆ సమయంలోనే వారు రావాలని సూచించారు. ఇంతే కాకుండా కార్పొరేట్ ఆసుపత్రుల లో జరిగే వైద్య చికిత్సలను హుజూరాబాద్ ఆసుపత్రిలో లభిస్తున్నట్లు పేద ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలోనే ఆసుపత్రికి స్కానింగ్ మిషన్ రానుందని దీనికి తోడు మరిన్ని మెరుగైన చికిత్సలు జరుపుతామని ఈ ప్రాంత ప్రజలు ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమీక్షలో కరీంనగర్ వైద్య విధాన పరిషత్ ఏడి నజీముల్లా, ఏవో అహ్మద్, డాక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది



- బీసీ సాధికారత సంఘం

రాష్ట్ర అధక్షుడు కొండ దేవయ్య



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం) :** విద్యార్థులకు కరాటే విద్య పై చదువులతో పాటు ఉద్యోగాలకు, ఆత్మరక్షణకై ఎంతగానో ఉపయోగపడుతుంది అని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధక్షుడు కొండ దేవయ్య అన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా చాంపియన్ షిప్ కరాటే టోర్నమెంట్ లో మెడల్స్ సాధించిన 30 మంది ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులను బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ మున్నూరుకాపు సంఘంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొండా దేవయ్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు విద్య ఎంత ముఖ్యమో ధృడంగా, ఆరోగ్యంగా, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అంతే అవసరమని అన్నారు. బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను తల్లి తండ్రులు గుర్తించి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరాటే విద్యతో పాటు ఇతర క్రీడలను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర కరాటే ఒకినావ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, అంతర్ రాష్ట్ర, అంతర్ జాతీయ స్థాయిలో కరాటే టోర్నమెంట్లో పాల్గొని ఎన్నో బంగారు పథకాలను ఇతర మెడల్స్ సాధించారన్నారు. తన శిక్షణలో సుమారు 60 మందికి పైగా బ్లాక్ బెల్ట్స్ సాధించారని తెలిపారు. తమకు సహకారం అందిస్తున్న కొండ దేవయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధికార ప్రతినిధి మారం కుమార్, జిల్లా బీసీ నేతలు కూరగాయల కొమురయ్య, తుపుకారి సత్యయ్య,తోట రాజు, కుంభం రవి, ఇల్లందుల వెంకటేష్, ఇప్పాపూల అజయ్, సీహెచ్.రామస్వామి గౌడ్, ఎట్టెం సాయికృష్ణ, చిలుక దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో పశు వైద్య శిబిరం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ముల్కనూరు నందు డాక్టర్ వి రఘుబాబు అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గోజాతి పశువులలో మరియు గేద జాతి పశువులలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ యొక్క శిబిరమునకు మామునూరు నుండి ప్రాంతీయ పశువైద్య శిక్షణ కేంద్రం నుండి డాక్టర్లు ఏడి డాక్టర్ బాలాజీ, డాక్టర్ వెంకట్ రాజు మరియు డాక్టర్ తిరుపతి విచ్చేసినారు అదేవిధంగా ట్రైనింగ్ పొందుతున్న కొత్త డాక్టర్లు 25 అదేవిధంగా పశు వైద్య యూనివర్సిటీ గర్భకోశ వ్యాధుల చికిత్సలో నిష్ణాతులైన ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అదేవిధంగా జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం నుంచి డా నాగమణి హాజరైనారు అదేవిధంగా ఇక్కడ రైతులందరికీ తెలియజేయడం జరిగినది ఈ విషయాన్ని ముందుగానే అందుకు అనుగుణంగా రైతులందరూ ఈరోజు వారి యొక్క ఆవులను మరియు గేదెలను ఈ శిబిరమునకు తోలుకొని రావడం జరిగినది అట్టి పశువులను వచ్చిన నిపుణులు వాటిని పరీక్ష చేసి సరియైన మందులు ఉచితంగా ఇవ్వడము జరిగినది ఈ యొక్క శిబిరము నిర్వహణ కొరకు మందుల కంపెనీలు ను రిక్వెస్ట్ చేయగా కోరగా వారు హితోదికంగా వారి యొక్క మందులను తీసుకొచ్చి రైతులకు ఇవ్వడం జరిగినది కంపెనీ వాళ్లు రావడం జరిగినది వారి యొక్క సేవలు ఇక్కడ రైతులకు అందించడం జరిగినది నిర్వహించి రైతులు ఏ విధంగా వాటి యొక్క పాడిపశుల యొక్క నిర్వహణ చేయగలరని విషయాల మీద కూడా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది, ఈ చికిత్స శిబిరంలోపశువైద్య గర్భకోష వ్యాధి నిపుణులు డాక్టర్ ఎస్ పి రెడ్డి పాల్గొని చికిత్స చేయడం సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# గ్రామానికి వీధి దీపాలు అందించిన యువ నాయకులు రాజశేఖర్, బాలు



**దమ్మపేట, సెప్టెంబర్ 23(నినాదం):** మొద్దులగూడెం గ్రామపంచాయతీలో యువజన కాంగ్రెస్ నాయకులు బొంతు రాజశేఖర్, కర్లపూడి బాలు సహకారంతో ఎల్ఈడి వీధి దీపాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సొంత ఖర్చులతో గ్రామానికి విధి దీపాలను అందించిన యువ నాయకులను అభినందించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని, అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిష్కరించుకోవడానికి వీలుంటుందని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పై ఉందని అన్నారు. మొద్దులగూడెం ఎంపీటీసీ స్థానంతో పాటు, మొద్దులగూడెం గ్రామ పంచాయతీ, తాటి సుబ్బన్న గూడెం గ్రామపంచాయతీలను కూడా తప్పకుండా గెలవడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ కృష్ణయ్య, బొగ్గం యెహోషువ, దొండపాటి రామారావు, దొడ్డ నరేష్, ఎస్.కె కాశీం, నక్కా తనోజ్ పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం.. పరీక్షలతో సాధ్యం

## కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్



**అల్వాల్, సెప్టెంబర్ 23 (నినాదం)**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'స్వాస్థనారీ.. సశక్తి పరివార్ అభియాన్' పేరుతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మల్లికార్జున నగర్ లో గల ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మంగళవారం మహిళలకు రెండు రోజులకు పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి కార్పొరేటర్ నూతన సునీత రాము యాదవ్ పాల్గొని మహిళల ఆరోగ్య పరిస్థితిలను డాక్టర్ రాధా తో కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు విటమిన్ బి12, మరియు విటమిన్ డి పరీక్షలతో పాటు మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ సంబంధిత పరీక్షలతో పాటు చెవి, ముక్కు, చర్మ, దంత, గొంతు, మానసిక రుగ్మతలు ఓరల్ సర్వే మరియు మూత్ర పోష సంబంధిత ఇన్ఫెక్షన్లు ఫెల్విక్, ఇన్న మీటరీ, నెలసరి పరీక్షలు, సంతాన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. బుధవారం రెండవ రోజు గైనిక్ పరీక్షలతో పాటు ఇతర ముఖ్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ రాధా తెలిపారు. అనంతరం మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల తో పాటు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, నర్సలతో పాటు బీఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ పాల్గొన్నారు.

# 33కేవీ లైన్ టెస్ట్ ఛార్జ్ చేసిన జగిత్యాల జిల్లా ఎస్ఈ సుదర్శనం



**మల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం):** ఎన్పీడీసీఎల్ సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మల్లాపూర్ మండలం వి వి రావు పేట సబ్ స్టేషన్ నందు నూతనంగా నిర్మించిన 33 కెవి లైనును టీజీఎన్పీడీసీఎల్ జగిత్యాల జిల్లా సుదర్శనం సాంకేతికంగా టెస్ట్ ఛార్జ్ చేశారు. ఈ సందర్భంగా సుదర్శనం మాట్లాడుతూ గోదురు 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33కేవీ వి.వి రావు పేట సబ్ స్టేషన్ కు లైన్ ద్వారా మాత్రమే సరఫరా అవుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు సరఫరా అంతరాయములు తగ్గించాలనే ఉద్దేశంతో మరొక లైనును నిర్మించినట్లు తెలిపారు. ఇట్టి లైను మల్లాపూర్, కొత్త దాంరాజ్ పల్లి సబ్స్టేషన్లకు ఆల్టర్నేట్ సప్లై గా ఉపయోగపడుతుందని అన్నారు. ఈలైనును మంగళవారం సాంకేతికంగా టెస్ట్ చార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సుదర్శనం, టెక్నికల్ డీఈ గంగారం, కన్స్ట్రక్షన్ డిఈ గోపికృష్ణ , మెట్ పల్లి డిఈ మధుసూదన్ , మెట్ పల్లి ఏడి అమరేందర్, కన్స్ట్రక్షన్ ఏడిఇ రాజా బ్రహ్మాచారి, టిర్ఈ ఏడిఇ అనిల్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాఘవపేట, మేడిపల్లి సెక్షన్ల ఏఈలు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 24 సెప్టెంబర్ 2025

## బిజెపి నాయకులపై పెట్టిన అక్రమ కేసులు తీసేయాలి..

**-బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** 27-10-2020 రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక ఉప ఎన్నికల్లో అభ్యర్థి రఘునందన్ రావు ప్రచారంలో భాగంగా దుబ్బాక వెళుతున్న అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ అరెస్ట్ కు నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం, అప్పటి ప్రభుత్వం బీజేపీ నాయకులు. పిడుగు కృష్ణ ముదిరాజ్. గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్. గుర్రం సురేష్. కర్రవుల డేవిడ్ రాజ్. పెండ్యాల రవి. బుంగ మహేష్. భాషబోయిన వాసు . అయితే పవన్ కుమార్. ముప్పు యాదగిరి. లపై అక్రమంగా కేసులు పెట్టడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిన కేసులు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసివేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గామాత మండపంలో వీహెచ్ ఆర్ పూజలు..



**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** గోదావరిఖని నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి తమ స్వగ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గా మాత అమ్మ వారి దగ్గరకి వారి ఆహ్వానం మేరకు దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో అమ్మ వారి, చల్లని చూపు ఉండాలని కోరుకన్నారు. అనంతరం శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆహ్వానం మేరకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి బిసి అసోసియేషన్
## ఆర్జీ1 ఉపాధ్యక్షుడిగా పెంచాల తిరుపతి



**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** సింగరేణి కాలరీస్ బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ1 ఉపాధ్యక్షుడిగా రామగుండం ఏరియా టు ఇంక్లైన్ లో మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్న పెంచాల తిరుపతి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఏ నాగేశ్వర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణి బిసి ఉద్యోగుల హక్కులు రక్షణ విషయంలో ఎల్లవేళలా ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెంచాలా తిరుపతి మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ రమేష్ స్థానిక నాయకులకు మంగళవారం తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రామగుండం ఏరియాలో సింగరేణి ఉద్యోగుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-ఎస్సై ప్రవీణ్ కుమార్**



ధర్మారం సెప్టెంబర్ 23 (నినాదం) గ్రామాలలో దసరా వేడుకలు కానీ దుర్గ భవాని వేడుకలు గాని శాంతియుతంగా జరుపుకోవాలని ధర్మారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు కొత్తూరు గ్రామంలో నెలకొల్పిన దుర్గ భవాని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ గ్రామాలలో నెలకొల్పిన దుర్గ భవాని నవరాత్రి వేడుకలను కూడా శాంతియుతంగా సోదరభావంతో నిర్వహించుకోవాలని, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## బతుకమ్మ వేడుక కోసం పిచ్చి మొక్కలు తొలగింపు



**మంథని సెప్టెంబర్ 23 (నినాదం):** ఆడబిడ్డల పండుగ బతుకమ్మ పండుగ వేడుక కోసం మంథని బిఆర్ఎస్ నాయకులు పిల్లి సత్తయ్య పిచ్చి మొక్కలు తొలగించారు. మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధి పోచమ్మ వాడలోని ప్రజల కోరిక మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి సత్తయ్య బతుకమ్మ, దసరా పండుగలు పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలు తొలగించారు. బతుకమ్మ వేడుక కార్యక్రమానికి స్థలం శుభ్రం చేయించారు. తన సొంత ఖర్చులతో సేవ చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగ బతుకమ్మ, పండుగ ఆడబిడ్డలంతా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన తెలిపారు. స్థానిక ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలను ముందస్తుగా తెలిపారు.

## ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం



**మహబూబాబాద్ సెప్టెంబర్.23(నినాదం):** మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేదదినోత్సవం జిల్లా కేంద్రంలో గల లయన్స్ భవన్ నందు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లయన్స్ క్లబ్ జోన్చైర్మన్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ వీరన్న, సెక్రటరీ రవీందర్రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ఇంచార్జ్ మరియు జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్మాట్లాడుతూ ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఈశిబిరంలో 300 మందికి పైగా వైద్య సేవలు పొదారని, వచ్చిన వాళ్ళకి వైద్యసేవలు అందించడంతో పాటుగా ప్రతిరోజు ఆచరించవలసిన కనీస యోగాసనాలు నేర్పించిపాటించవలసిన ఆరోగ్య సూత్రాలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు రవికుమార్, పూజిత, సూర్యం జిల్లాప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ మరియు సిబ్బంది కిషన్, రమేష్, ఇందుమతి,సజయ్, వీరన్న, శైలజ, స్వరూప, సుకన్య మరియు యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడమే ప్రధాన ధ్యేయం

-ప్రజాన్యాయానికి కొత్త శకం
-ఈ ఘనత నేటి యువతకు స్ఫూర్తి..
-పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి నియామకం



పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 23 (నినాదం): కృషి పట్టుదల అయన సొంతం న్యాయం అనే పదం పుస్తకాల్లో మాత్రమే కాకుండా,ప్రతి సామాన్యుడి జీవితంలో సజీవంగా ఉండాలని విశ్వసించిన న్యాయవాది డొంకెన రవి, నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియామకం కావడం ఆయన దీర్ఘకాల కృషికి వెలుగు పూసిన ఘనత ఆయనదే.సాధారణ కుటుంబంలో పుట్టి,కష్టనష్టాల మధ్యన చదువుకుని న్యాయరంగంలో అడుగుపెట్టిన రవి ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి, బలహీన వర్గాల హక్కుల కోసం ఎంత గానో పోరాడారు.న్యాయం కోసం ఆయన చేసిన నిస్వార్థ పోరాటం, ఆయనను నేడు ఈ గౌరవ స్థానానికి తీసుకొచ్చింది.అయన ప్రయాణం న్యాయవాదిగా ప్రారంభమై,ఒక్క వ్యక్తి కోసం కాదు.సమాజం మొత్తం కోసం సాగింది.అన్యాయం ఎదుర్కొంటున్నవారికి బలంగా అండగా నిలిచి,న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడమే ఆయన ప్రధాన ధ్యేయం.న్యాయం కొద్దిమందికే కాదు,ప్రతి బలహీనుడి హక్కు అన్న నమ్మకంతో పని చేసిన ఆయన,నేడు న్యాయరంగంలో ఒక ప్రేరణాత్మక ఆదర్శంగా నిలిచారు.రవి పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నీ అమ్మకం,కేవలం ఒక వ్యక్తిగత విజయమే కాదు.ప్రజా న్యాయానికి దక్కిన గౌరవం,పేదల న్యాయం కోసం నడిచిన ప్రతి అడుగుకి లభించిన గుర్తింపు.ఈ ఘనత,నేటి యువతకు స్పష్టమైన సందేశం ఇస్తోంది.. పట్టుదల,అంకితభావం,కృషి ఉంటే ఎవరైనా సమాజానికి వెలుగునిచ్చే స్థాయికి ఎదగవచ్చని డొంకెన రవి నిరూపించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకో,వంట వార్పు కార్యక్రమాలలో ప్రధాన భూమిక పోషించారు.ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నారు.అయన చేసిన సేవలు వెల కట్టలేనివి పలువురు కొనియాడారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు,మంత్రి శ్రీధర్ బాబు,మంత్రి వద్లూరి లక్ష్మణ్ కుమార్,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్,ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విజయశాంతి,కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు న్యాయవాదులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మరో కమిటీ అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు



**వరంగల్ సెప్టెంబర్ 23 ( నినాదం న్యూస్ ) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ ) పేరు చెప్పి శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో కొంతమంది పెట్టుకున్న పెట్టుకున్న సమావేశానికి టిడబ్ల్యూజేఎఫ్ కు ఏ సంబంధం లేదని టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్ లు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అంటూ నవతెలంగాణ దినపత్రికకు చెందిన విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకొని మరో కమిటీ అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవాలు లేవని జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గమనించగలరన్నారు. వరంగల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ అట్టి ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. టిడబ్ల్యూజేఎఫ్రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ,రాష్ట్ర నాయకుల సమక్షంలో 5 జులై 2025 (రెండు నెలల క్రితమే) వరంగల్ జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. అధికారిక యూనియన్ తో సంబంధం లేని వ్యక్తులు, వేర్పాటు వాదులు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ గతంలో సంఘ సభ్యులుగా ఉండి ఎటువంటి కార్యాచరణ చేపట్టకపోవడం, మహసభలకు కూడ హాజరు కాకుండా ఇప్పుడు కమిటిని ఎన్నుకున్నాం అంటూ తప్పుడు ప్రచారాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుడు ప్రచారంలో కూడ నవతెలంగాణ దిన పత్రికకు చెందిన వారు 16 మంది కమిటీ సభ్యులుగా బహిర్గతం చేయగా మాదే పై చెయి అంటూ నవతెలంగాణ దినపత్రికకు చెందిన ఐదుగురు ప్రధాన పదవుల్లో ,మిగతా ముగ్గురు అనుబంధ సభ్యులుగా పెట్టుకుని నామమాత్రంగా ఉండే పదవుల్లో మిగతావారని ప్రకటించి వారి చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. వారు చేస్తున్నటువంటి ఈ విధమైన చర్యలను గ్రహించిన రాష్ట్ర కమిటీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏ ఒక్కరికి గాని ఎవరి స్వార్థానికి గాని దాసోహం కాకుండా స్వచ్ఛంద యూనియన్ గా ఉండేందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్ద మధ్యతరహా చిన్న మీడియా అందరి సహకారంతో యూనియన్ ను బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించి అన్ని జిల్లాల్లో అందరినీ కలుపుకొని కమిటీలు వేయడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లా కమిటీ రెండు నెలల క్రితమే మహాసభలు పూర్తిచేసుకుని బైలా ప్రకారం పూర్తిస్థాయి కమిటీ నియమించబడిందని, కొత్తగా ప్రచారం చేసుకుంటున్న కమిటీతో తమకు ఎటువంటి సంబంధం లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ప్రకటించింది. ఈసమావేశంలో అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ ,ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సంయుక్త కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్, చంద్ర , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయాలకు నిధులు మంజూరు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 23 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో ఉన్న నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయం పక్కనే సబ్ డివిజన్ కార్యాలయాల నిర్మాణాలకు రూ.63 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మధుసూదన్ రావు తెలిపారు. ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం పరిధిలో మొత్తం నాలుగు సబ్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయని, అందులో ఒకటి మాత్రమే డివిజన్ కార్యాలయం పక్కన ఉండేదని, మిగతా మూడు సబ్ డివిజన్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. డివిజన్ కార్యాలయం పక్కనే ఉన్న వనపర్తి సబ్ డివిజన్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఆ స్థలంలో నూతనంగా నాలుగు సబ్ డివిజన్లు ఒకే దగ్గర ఉండే విధంగా నిర్మాణం పనులు చేపట్టామని చెప్పారు. ఒకే దగ్గర సబ్ డివిజన్లు ఉండడం పట్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న మూడు సబ్ డివిజన్లు ఇక్కడే ఉండనున్నాయని ఆయన వివరించారు. సొంతభవనాల్లోకి సబ్ డివిజన్ కార్యాలయాలు వస్తే ప్రభుత్వానికి అద్దెల భారం తప్పుతుందని చెప్పారు. ఈ భవనాల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పనులు పూర్తయి కార్యాలయాలు ఇక్కడికి మారితే అధికారులకు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన చెప్పారు.

## బాల్య వివాహాలను సంపూర్ణంగా అరికడదాం




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం)** బాల్యవివాహాలను సంపూర్ణంగా అరికడదామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని, దీన్ని అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు ఏడాదికి 10 లక్షల వరకు బాల్యవివాహాలు జరుగుతున్నాయని, ఈ మహమ్మారి నేటికీ ప్రజలను పట్టిపీడిస్తున్నదని ఆమె గుర్తు చేశారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం క్షీణించడంతోపాటు కుటుంబ భారం పెరగడంతో అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు.చిన్న వయస్సులో బాల్యవివాహాలు చేయడం వల్ల శరీరం పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల తల్లి, బిడ్డ ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. దీంతోపాటు భర్తల పెత్తనం పెరిగి కుటుంబ కలహాలకు దారి తీస్తున్నాయని ఆమె గుర్తు చేశారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల చదువు హక్కు తెలుసుకోవడంలో సామర్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి అనంత రాజ్, మాజీ పీపీ రవీందర్, న్యాయవాదులు వెంకటాచారి, ఉత్తరయ్య, తరుణ్ తేజస్ నాయక్, సాయినాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, చందు నాయక్, వెంకటేష్, ఉమామహేశ్వర్ రెడ్డి,గోపాలకృష్ణ, శ్రీదేవి తదితరులు ఉన్నారు

## ఈ కార్యాలయంలో సమాచార అధికారులు లేరా..?

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం (మిషన్ భగీరథ) సబ్ డివిజన్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలులో అధికారుల నిర్లక్ష్యం కనబడుతుంది.ప్రతి కార్యాలయంలో స.హ.చట్టం బోర్డు ఏర్పాటు చేసి అందులో అధికారులపేర్లు, హోదా, సెల్ నెంబర్లు రాయాల్సి ఉంది. కానీ ఎన్నో నెలలుగా మిషన్ భగీరథ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన బోర్డులో అధికారుల పేర్లు రాయలేదు.కార్యాలయానికి వచ్చే కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజలకు పేర్లు లేని స.హ.చట్టం బోర్డు దర్శనమిస్తున్నది. ఈ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఇ లు, కార్యాలయ సిబ్బంది ఉంటారు. అధికారులు నిత్యం కార్యాలయానికి వస్తున్న సమాచార హక్కు చట్టం బోర్డుపై పేర్లు రాయలేదనే ఆలోచన రాకపోవడంపై చట్టం అమలులో అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని పలువురు విమర్శిస్తున్నారు.ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు అవుతుందా.? లేదా.. స.హ.చట్టం అధికారులను నియమించారా..? లేదా అనే సందేహం వ్యక్తం అవుతుంది. సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ




కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అధికారుల పేర్లు రాయాలని పలువురు కోరుతున్నారు


## మేఘున్న అభయ హస్తంతో ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ 19వ వార్డులో మంగళ వారం అనారోగ్యంతో చెవ్వ కొండన్న మృతి చెందాడు.ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం అందించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజక వర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, నాయకులు చీర్ల గోపికృష్ణ,ఏర్పుల రాములు ఆధ్వర్యంలో చెవ్వ కొండన్న కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

## విద్యాసంస్థల బలోపేతానికి ముఖ్యమంత్రి అంగీకారం

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడి**



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) విద్యాసంస్థల బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల సొంత భవనాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ముఖ్య మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. వనపర్తిలోని విద్యాసంస్థలన్నింటికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ,పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి, పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొన సాగుతున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణం, వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంతభవన నిర్మాణం పనుల గురించి ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణం, మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంతభవన నిర్మాణానికి త్వరలోనే జీవోలు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు

## ఈ జి సి కౌన్సిలింగ్ మెంబర్ దండు రమేష్కు సన్మాన మహోత్సవం.

**- దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మల్హార్ సెప్టెంబర్ 23(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫక్షన్ హాల్ లో జరిగే సన్మాన సభ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర ఈ. జి.సి.కౌన్సిల్ మెంబర్ గా నియమించిన సంధర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా విచ్చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాశనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు,నాగరి ప్రీతం ,తెలంగాణ రాష్ట్ర ఎస్.సి.కార్పొరేషన్ చైర్మన్, గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి శాసనసభ్యులు, అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు లీడర్స్ మాజీ ఎంపీపీ లు జెడ్పీటీసీలు ఎంపీటీసీలు గ్రామ శాఖ మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు అందరూ యొక్క కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరుతున్నారు.

## మేధావుల సదస్సును విజయవంతం చేయండి

**- జిల్లా దళిత కాంగ్రెస్ చైర్మన్ దండు రమేష్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 24న జయశంకర్ భూపాలపల్లిలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరిగే మేధావుల సదస్సుకు జిల్లాలోని మేధావులంతా హాజరై విజయవంతం చేయాలని జిల్లా దళిత కాంగ్రెస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఈజిసి కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. మేధావులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ,ఐ ఎన్ టి యూ సీ,మహిళ కాంగ్రెస్, ఆయా విభాగాల నాయకులు విజవంతం చేయాలని కోరారు.